# ఇదొక ఇన్‌స్పిరేషన్

## - సుంకర భాస్కరరావు

సుబ్బారావు మెడిసిన్ చదువుతున్నాడు. అందానికి అందం, డబ్బుకి డబ్బు పుష్కలంగా ఉన్న సుబ్బారావుకి వున్న ఒకే ఒక్క సరదా ప్రేమించడం. అయితే సుబ్బారావుది వెరైటీ ప్రేమ. ముందు ఒక అమ్మాయిని ప్రేమిస్తాడు. ఈ అమ్మాయి బాగుంది అని అనిపించి అప్పుడు ధారాళంగా ఆ అమ్మాయికి బోలెడు వాగ్దానాలు చేసేస్తాడు. వాగ్దానాలు చేయడంలో సుబ్బారావుకి మరెవరూ సాటిరారు.

సుబ్బారావు ప్రేమ సినిమాలు, షికార్లు, రెస్టారెంట్లలో చిరుతిళ్ళు తింటూ కబుర్లు చెప్పుకోవడాలూ వరకే పరిమితం. అలా ప్రేమించిన ఆ అమ్మాయితో వారంరోజులు తిరగగానే సుబ్బారావు మనసు మారిపోతుంది. కారణం సుబ్బారావుకి ఆ అమ్మాయిలో ఏవేవో లోపాలు కనిపిస్తాయి. ఆ తరువాత ఆ అమ్మాయి బాగోలేదని అనిపిస్తుంది. అప్పుడు ఆ అమ్మాయిని ప్రేమించడం మానేస్తాడు. అంటే అదేనండి, ఆ అమ్మాయిని కలవడం మానేస్తాడు. ఏవేవో అబద్ధాలు చెప్పి ఆ అమ్మాయి తనని కలిసే ప్రయత్నం మానుకునేలా చేస్తాడు. అంటే వదిలించుకోవడంలో తన ప్రతిభ చూపిస్తాడు. అంటే దీని అర్థం మరో అమ్మాయి బాగుందని అనిపించి ఆమె ప్రేమలో పడ్డాడు అని అర్థం.

కాబట్టి సుబ్బారావు అమ్మాయిల్ని వలేసి పట్టడంలోను, అలాగే వద్దనుకున్నప్పుడు ఆ అమ్మాయిల్ని వదిలించుకోవడంలోనూ నెంబర్‌వన్ అనే అనవచ్చు. ఈ రెండు విషయాల్లో అతడు ఘనుడే. ఎవర్ని ఏ మాటలు చెప్పి బోల్తా కొట్టించాలో సుబ్బారావుకి తెలిసినంతగా మరెవ్వరికి తెలీదేమో!

సుబ్బారావు ప్రేమ గ్రంథం పేజీలు పెరిగిపోతూ ఉన్నాయి. ఒక్కో పేజీలో ఒక్కో అమ్మాయి తొంగి చూసి ఫేడైపోతున్న ట్రాన్సిషన్ పీరియడ్‌లో ఒకరోజున సుబ్బారావు నిజంగా ప్రేమించదగిన ఒక అమ్మాయి ఒక కొత్త పేజీలో అడుగుపెట్టింది.

అప్పుడు సుబ్బారావు మెడిసిన్ ఫైనల్ ఇయర్‌లో వున్నాడు. ఢిల్లీ నుంచి ట్రాన్స్‌ఫర్ అయివచ్చిన ఒక ఐఎఎస్ ఆఫీసర్ కూతురు విమోనిష. అందానికి అందం, అంతకుమించిన తెలివితేటలు విమోనిష సొంతం. ఆమె ఓరోజు సుబ్బారావు చదివే మెడికల్ కాలేజీలో అడుగుపెట్టింది. ఆపై మరో రోజు సుబ్బారావు లుక్కుల కంప్యూటర్‌లో ఎంటర్ చేయబడింది. ఆపై ప్రతిరోజూ సుబ్బారావు ప్రేమ ఫైల్‌లోకి డేటాగా మారి ఫీడ్ కావడం ప్రారంభించింది.

మన సుబ్బారావు పర్సనల్ పిసిలో విమోనిషతో రొమాన్స్ ఫైల్ ఓపెన్ కావడం జరిగింది. అయితే ఈ విమోనిష, సుబ్బారావు పాత క్లియోపాత్రల లాంటిది కాదు. బ్లైండ్ లవ్ బర్డ్ కానేకాదు. కాదుగాక కాదు. ఏ మనిషినయినా క్షణాలలో అప్పుడే మార్కెట్‌లోకి వచ్చిన హాట్ హాట్ థ్రిల్లర్‌లా చదివేస్తుంది. అందుకే సుబ్బారావుని హిడెన్ బిన్ లాడెన్ లాంటి కరకు సందేహ దృక్కులతో చాలా టఫ్‌గా పరీక్షిస్తూ వుంది. కాస్త అవకాశం దొరికితే చాలు సుబ్బారావుని కరోడ్‌పతి టెస్టులు చేసేస్తూనే వుంది.

ఆ రోజు టాంక్‌బండ్‌మీద జన సంచారానికి దూరంగా కూర్చున్నారు సుబ్బారావు, విమోనిష. వాళ్ళు సినిమాలలోలా డ్యూయెట్లు పాడుకోడం లేదు. విమోనిష అందాలని సుబ్బారావు తన నయన మధుపాత్రలలో నింపుకుని ఆస్వాదిస్తున్న మూమెంట్ అది.

''ఇంతవరకూ ఎవరినీ ప్రేమించలేదా?'' నవ్వుతూనే సుబ్బారావుని అడిగింది విమోనిష.

సుబ్బారావు విమోనిష సౌందర్య రసాస్వాదన మత్తులోంచి ఒక కిక్కుతో బైటికి గెంటివేయబడ్డాడు. ఇరకాటంలో పెట్టే ప్రశ్న. విమోనిష స్మార్ట్ థింకింగ్‌కి మచ్చుతునక. ఒళ్లు దగ్గర పెట్టుకుని సమాధానం ఇవ్వాలి. ఆలోచిస్తున్నాడు స్పీడుగా సుబ్బారావు.

''నో.. యస్!'' అన్నాడు సుబ్బారావు.

అయోమయంగా చూసింది విమోనిష.

''ఆడపిల్లలతో సరదాగా తిరగడం ప్రేమించడం అనుకుంటే యస్... గర్ల్ ఫ్రెండ్స్‌తో తిరగడం ప్రేమించడం ఎలా అవుతుంది అనుకుంటే మై ఆన్సరీజ్ నో. డిసైడ్ యువర్ సెల్ఫ్ విమో... సుబ్బారావు.

'నీ అతితెలివితేటలు నా దగ్గర ... సుబ్రావ్' అనుకుంది విమోనిష సుబ్బా... చెప్పడంలేదన్న కసితో.

''అంటే నువ్వు అమ్మాయిలని ... డానే వాళ్ళు నీ వెంటపడి నీతో ఫ్రీగా తిరి... నన్ను నమ్మమంటావ్? మనం వుంటు... యాలోనా లేక న్యూయార్క్ సిటీ కల్చ... విమోనిష క్రాస్ ఎగ్జామినేషన్ ప్రారంభించి...

విమోనిషతో ఫ్రాంక్‌గా ఉండాలి. లేకపోతే ... దూరమైపోతుంది. ఈ ఆలోచనతో భయప... సుబ్బారావు.

''అఫ్‌కోర్స్! నీ సందేహం సమంజ... ఇలు..ఇలు అనడంతో ప్రేమించడం అ... తుందా? ప్రేమ అన్నది మనసులో మధుర భా... మొగ్గ తొడగాలి. పువ్వులా పుట్టాలి. చందనం... మళించాలి. అతి మనోహరంగా ఈ భావాన్ని అ... మైన పదాలలో అభివ్యక్తీకరించారు సినారే... 'మాట్లాడని మల్లెమొగ్గ మాదిరిగా నడిచిరా! ని... ఎరుగనట్టి నిమ్నగవలె నడిచిపో!' అంటూ. ప్రేమ రాక పోక అంత సుకుమారం. అనునిత్యం జీవితమంతా ఆక్రమించుకుని వుండి అనుక్షణం ఆహ్లాదమైన చల్లదనం అందించాలి. సరదాగా అమ్మాయిలతో తిరగడం అంతా ప్రేమ అనిపించుకోదు'' అన్నాడు సుబ్బారావు పొయిటిక్ టచ్ ఇస్తూ.

సుబ్రావ్ గాడిలో పడుతున్నాడు. మూడ్‌లోకొచ్చి దాచుకున్న నిజాలన్నీ చెప్పేస్తాడు. దోచుకున్న ప్రేమనంతా కక్కేస్తాడు. మటాష్ అయిపోతాడు అనుకుంది విమోనిష.

''అంటే... ఆడపిల్లలతో సరదాగా తిరగడంకోసం వాళ్ళని ప్రేమిస్తున్నామని అబద్ధాలు చెప్పక తప్పదంటావ్? ప్రేమించకపోయినా ఫర్వాలేదుగానీ ప్రేమిస్తున్నానమీ నిన్ను అని నమ్మబలికేయాలంటావ్! లవ్వు చేస్తున్నానని అబద్ధాలు చెప్పెయ్యాలంటావ్, దట్స్ మీన్స్ వాళ్ళ జీవితాలతో ప్రేమ పేరుతో ఆడుక్కోవచ్చునంటావ్. అందుకేగా అలా ఆడుకుంటున్నావ్. యామై రైట్? చెప్పు సుబ్బారావ్?'' వచ్చే కోపాన్ని పళ్ళ బిగువున నొక్కిపెట్టి విమోనిష సుబ్బారావుని కూల్‌గా నమిలి చప్పరించసాగింది.

సుబ్బారావు కంగారుపడ్డాడు. విమోనిష స్పీడ్‌లో వుంది. ఆమె మనసులో అనుమాన బీజాలు నాటుకుంటున్నాయి. ఆమె దృష్టిలో తను విలన్‌గా మారిపోతున్నాడు. సుబ్బారావు చాలా బాధపడ్డాడు. ఇంకా చాలా కంగారు పడ్డాడు. తన పరువుకి జరుగుతున్నది లేదా జరగబోతున్నది డామేజ్. దాని నుండి ఆత్మరక్షణ చేసుకోవాలి. ఎలా? సుబ్బారావుకి అర్థం కాలేదు తక్షణం. ఆలోచిస్తున్నాడు. ఆలోచించాడు. ఫ్లాష్‌లా వచ్చిందొక ఆలోచన.

''విమోనిషా! నీకు తెలుసో తెలియదోగానీ నేను

చాలా నిజాయితీగా వ్యవహరిస్తున్నాను. ఏదీ దాయకుండా అన్నీ నిజాలే చెబుతున్నాను. ఒక్క అబద్ధం కూడా ఇంతవరకూ నీకు చెప్పలేదు. చెప్పను కూడా. ఎందుకో తెలుసా?''

విమోనిష సుబ్బారావునే చదవసాగింది. సుబ్బారావు ఒక్కక్షణం ఆగి మళ్ళీ చెప్పసాగాడు.

''విమోనిషా! ఎందుకంటే... ఐ లవ్ యు. ఐ లవ్ యూ విమోనిషా! ప్రేమకి ముందు మనం ఒకరినొకరం అర్థం చేసుకోవాలి చక్కగా. లేకపోతే మన ప్రేమ ప్రిమెచ్యూర్ బేబీ అయిపోతుంది. నౌ లెట్ మి టెల్ యు ఫ్యాక్ట్స్... ఓన్లీ ఫ్యాక్ట్స్. నేను ఆడపిల్లలతో సరదాగా తిరిగాను. నిజమే. అయితే దట్స్ ప్యూర్ ఫ్రెండ్‌షిప్. లేదా అవి అవగాహన కోసం ఓన్లీ కాంటాక్ట్ మీట్స్ అని అనుకోవాలి. యాజే మేటర్ ఆఫ్ ఫ్యాక్ట్స్, నేను ఎవర్నీ మోసం చేయలేదు. బికాజ్ ఐ హావ్ మై ఓన్ నార్మ్స్. ఐ హావ్ మై ఓన్ ప్రిన్సిపల్. అంటే నేను వాళ్ళలో ఎవర్నీ ప్రేమించలేదు. ఇట్స్ సమ్‌థింక్ లైక్ వెర్నీ డేటింగ్. నేను చాలా ఫ్రాంక్‌గా చెప్తున్నాను విమో! నన్ను నమ్ము. నేను నిన్నే ప్రేమిస్తున్నాను. నిన్ను మాత్రమే ప్రేమిస్తున్నాను. నిన్ను మాత్రమే ప్రేమించగలను. నువ్వు నాకు దక్కినా సరే, నాకు అందకపోయినా సరే. ఐ లవ్ యు విమో! నన్ను నమ్ము'' అన్నాడు సుబ్బారావు. డెస్పరేట్‌గా వుంది ఆ టోన్.

సుబ్బారావుకి విమోనిష నచ్చింది. బాగా నచ్చింది. ఆమెని సుబ్బారావు ప్రేమిస్తున్నాడు. నిజంగానే ప్రేమిస్తున్నాడు. ప్రేమించని సమయంలో ప్రేమిస్తున్నానని సుబ్బారావు అబద్ధం చెప్పినప్పుడు, ఆ అమ్మాయిలంతా సుబ్బారావు మాటలు నమ్మారు. కానీ విమోనిషని నిజంగా ప్రేమించి ఐ లవ్ యు అని సుబ్బారావు ఎంత అరచి గీ పెడ్తున్నా విమోనిష సుబ్బారావు మాటల్ని నమ్మడంలేదు. అవి మాయమాటలు అంటున్నది. దట్స్ ది బ్యూటీ ఆఫ్ లవ్. దట్స్ ఆల్ యు నో అండ్ అట్ టు నో. చూసే వాళ్ళ కళ్లని బట్టి అందం. ఆంగ్ల కవి కీట్స్ అన్న మాటలవి. ఓడ్ టు నైటింగేల్‌లో, ప్రేమ విషయంలో కూడా అంతే. అందంలాగే ఒకరికి అందంగా వుంటే అది ఇంకొకరికి అందంగా ఉండదు. ఒకరు ప్రేమిస్తుంటే అది మరొకరికి నిజమైన ప్రేమ అనిపించదు. నటన అనిపిస్తుంది. సీరియస్‌గా ఆలోచించసాగాడు.

విమోనిష అందం అద్భుతం. ఆమె ఆలోచనా విధానంలోని చురుకుదనం ఉధృతం. ఆమెలోని ఆత్మీయత పరిపూర్ణం. సుబ్బారావుని అంతగా ఆకర్షించినవి ఇవే. అందుకే సుబ్బారావులో ఆమెపై తపన ఎక్కువ అయింది. కానీ విమోనిష మనసులో వొలికిన అనుమాన విష బిందువు ఇంతింతై వటుడింతై అన్నట్లుగా పెరిగి ఆమె మనసుని కలుషితం చేస్తుంది. ఆమె మనసులో సుబ్బారావు మీద అసహ్యాన్ని మరింత పెంచుతోంది.





## దానం

''నాయనలారా! ఈ బ్రతుకు అశాశ్వతం. ధన సంపాదనే మనిషి ధ్యేయం కాకూడదు'' నీతులు బోధించాడు హరిదాసు.

''అయితే మీ సంపాదన ఎవరికైనా దానం చేయవచ్చుకదా'' సభలో నుండి అడిగాడొకడు లేచి.

''ఆ పనీ చేస్తున్నా నాయనా! సంపాదించినదంతా నా పెళ్లాం బిడ్డలకే దానం చేసేస్తున్నా'' అన్నాడు హరిదాసు.

## చిట్‌ఫండ్

''ఒరే జగన్నాధం! ఏమీ ఆస్తి లేని వాడివి గత ఐదేళ్లల్లో ఇన్ని కోట్ల ఆస్తి ఎలా సంపాదించావురా'' ఆశ్చర్యంగా అడిగాడు చిన్ననాటి మిత్రుడు మోహన్.

''ఆ.. ఏముంది! ఐదేళ్ళ క్రితం ఓ చిన్న చిట్ ఫండ్ కంపెనీ పెట్టి ఈమధ్యనే ఐపి పెట్టాలే'' వివరించాడు జగన్నాధం.

## ఎవరికి చెప్పను?

''ఐ లవ్ యూ వాసూ'' అంది సరోజ.

''నిన్న ఐ లవ్ యూ చెప్పిన మీ చెల్లెలు గిరిజకు ఓకే చెప్పనా? ఇప్పుడు చెప్పిన మీకు ఓకే చెప్పనా?'' ఆలోచనలో పడ్డాడు శేఖర్.

## దబాయింపు

''ఉద్యోగం చేసే అమ్మాయే కావాలని పట్టుబడుతున్నావెందుకురా?'' అయోమయంగా అడిగాడు తండ్రి.

''మీకు తెలియదులే నాన్నా. ఉద్యోగం చేసే పెళ్లామయితే ఎలాగోలా దబాయించి మరీ బ్రతకవచ్చు'' అన్నాడు కొడుకు.

- **కలవకుంట్ల గురునాథపిళ్లై** (మదనపల్లె)

''సుబ్బారావ్! నీ మాటలు నేను నమ్మలేను. ఆడపిల్లలతో సరదాగా తిరిగానుగానీ ప్రేమించలేదు అంటున్నావు. నావల్ల వాళ్ళకే నష్టం జరగలేదు అంటున్నావు. నిజం మరొకటని నేను ఎందుకు అనుకోకూడదు? ప్రేమ పేరుతో ఒకరిని మోసం చేయడం తెలిసినవాడికి అలా ఎందర్నైనా మోసం చేసే తెలివితేటలు పుష్కలంగా ఉంటాయి. సుబ్బారావ్! నమ్మకానికి వున్న విలువ నీకేం తెలుసు? అమాయకురాళ్ళయిన అమ్మాయిలకి ఆశల స్వర్గం చూపి నమ్మకద్రోహం చేయగలిగిన నీ తెగింపే నీ అవలక్షణానికి సర్టిఫికెట్. కాదనగలవా?'' అంది విమోనిష లేజర్ నైఫ్‌లాంటి మాటలతో.

విసురుగా వెళ్ళబోయింది. కానీ సుబ్బారావు మాటలు ఆమెని కదలనీయకుండా అక్కడే ఆపాయి.

''విమోనిషా! వెళ్తానంటే నిన్ను ఆపే శక్తి ఎవరికీ ఉండదు. అయితే వెళ్ళేముందు ఒక మాట విని వెళ్ళు. ఇట్స్ మై హంబుల్ రిక్వెస్ట్'' అన్నాడు సుబ్బారావు బ్రతిమిలాడుతున్న ధోరణిలో.

ఏమిట్టై వుంటుందా ఇది? అనుకుంది విమోనిష. ఎనీవే అదేదో ఇంటరెస్టింగ్‌గా ఉండొచ్చు. విమోనిష మాట్లాడకుండా కామ్‌గా సుబ్బారావు పక్కన కూర్చుంది.

సుబ్బారావు ముఖంలో టెన్షన్ కనిపిస్తున్నది. విమోనిషలో నో రియాక్షన్స్.

''ఇష్టం ఎప్పుడు ఎక్కడ ఎలా ఏర్పడుతుందో చెప్పలేం. అయితే చాలాసార్లు మొదట ఏర్పడిన ఇష్టం చివరివరకూ కొనసాగదు. నా విషయంలోనూ ఇదే జరిగింది. మొదట నేను ప్రేమించిన అమ్మాయి మీద నాకున్న ఇష్టం కరిగిపోవడానికి కారణం... ఆమె నానుంచి తన అవసరాలకి నా డబ్బుని ఆశించిందే తప్ప నన్ను ప్రేమించలేదు. పెళ్లి చేసుకుందామని నా దగ్గర ప్రస్తావన తీసుకురాకపోయినా ఫర్వాలేదు. బిఫోర్ మ్యారేజ్ మనం ఎంత ఎంజాయ్ చేసినా తప్పులేదని నన్ను రెచ్చగొట్టే ప్రయత్నం చేసింది. నాకంటూ కొన్ని సిద్ధాంతాలు ఉన్నాయి. నాకు కాబోయే భార్య సమాజం కట్టుబాట్లని దాటకూడదు. నిజాయితీని కోల్పోకూడదు. అందుకే ఆమెని కాదన్నాను. మిగతా వారి విషయంలో కూడా ఇలాంటివే మరికొన్ని. నేను, సమాజం అంగీకరించలేని ఇబ్బందులు. వాళ్ళతో జీవితం పంచుకోలేనని అనిపించింది. అందుకే వాళ్ళని కాదన్నాను'' అని ఆగాడు సుబ్బారావు.




''ఒక విషయం నేను చెప్తాను నిజాయితీగా. కానీ నువ్వు నమ్మవు. అయినా విషయం నీకు చెప్పకుండా ఉండలే... ఆగాడు సుబ్బారావు.

ఏమిటా విషయం అని ఆసక్తిగా ... గింది విమోనిష.

''విమోనిషా! నా మనసుపై ఒక సైకలా... షన్ పడింది. ఎక్కడ, ఎప్పుడు ఎలా ... నాకు రాజకీయ నాయకుల ఉపన్యాసాల మీద విచిత్రమైన ఆలోచనలు వచ్చేవి. మన నాయకులు అది చేస్తాం, ఇది చేస్తాం అని వాగ్దానాలు చేస్తారు. అయితే ఆ వాగ్దానాలు కేవలం వాగ్దానాలుగానే ఉండిపోతాయి. తమ ప్రయోజనాలు సాధించడం కోసం మన నాయకులే అబద్ధాలనే ఆశ్రయిస్తున్నప్పుడు దానిని మనమూ ఫాలో అయితే తప్పేమిటి? ఈ ఆలోచన చాలాకాలం నా మనసులో నలిగి నలిగి చివరికి వాళ్ళని ఫాలో కావడం తప్పుకాదు అనిపించింది. అలా నాకు ఇదొక ఇన్‌స్పిరేషన్ అయింది.

ఈ నాయకుల ఈ ఆదర్శ ప్రభావంతో అమ్మాయిలతో స్నేహం సంపాదించడానికి కొన్ని అబద్ధాలని ఆశ్రయించాను. పెళ్లి చేసుకుందాం అని వాళ్ళతో వాగ్దానాలు చేసాను. ఇవి మన నాయకుల వాగ్దానాలవంటివే. అయినా వీటి వలన వాళ్ళకి కీడు జరగలేదు. ఎదుటివారికి కీడు చేయని అబద్ధాలని మనం వైట్ పాలిష్ అంటాం. తెల్లని అబద్ధాలు. నావీ అలాంటివే. నేను ప్రేమించాలని ప్రయత్నించాను. నాకు తగరు... చేతులు కడుక్కున్నాను. అయితే ముఖ్యంగా ఏ అమ్మాయికీ నావల్ల ఎలాంటి చెడు జరగలేదు'' అని ఆగాడు సుబ్బారావు.

ఈ మాటలకి ఆశ్చర్యపోయింది విమోనిష. ఆమెకి సుబ్బారావు మాటల్లో మొదటిసారిగా నిజాయితీ కనిపించింది.

''ప్రేమ అంటే ఏమిటన్నది నీ సాంగత్యంలోనే నాకు అర్థమయింది. నిజాయితీగా చెప్తున్నాను. నువ్వంటే నాకిష్టం. నీ రూపం నాకిష్టం. నీ మాటలు నాకిష్టం. నీతో కూర్చోవడం, మాట్లాడడం, చివరికి నన్ను నిలదీసి అడగడం.. ఇదంతా నాకిష్టం. నీకూ అలా అనిపిస్తేనే మనమిద్దరం ఒకటవుదాం. ఆలోచించి నెమ్మదిగా చెప్పు విమోనిషా'' అంటున్న సుబ్బారావు కళ్ళు చెమర్చాయి.

ఇద్దరూ కన్నీళ్ళు దాచుకున్నారు.

• • •

ఒకరోజున బెడ్రూంలో రిలాక్స్‌గా వున్న డాక్టర్ సుబ్బారావుకి కాఫీ ఇస్తూ ''మీ పాత ప్రేమ పార్ట్నర్స్ ఎప్పుడైనా, ఎక్కడైనా కనిపించారా డాక్టర్?'' అని డాక్టర్ విమోనిష నవ్వుతూ అడిగింది.

డాక్టర్ సుబ్బారావు కాఫీ త్రాగుతూనే కసిగా ''ఆడ కేసులు చూసేది తమరేగా డాక్టర్? వారిని ఏదో రోజున తమరే కనిపెట్టి నన్నూ పిలిస్తే అందరం కలసి సరదాగా కాఫీ త్రాగుదాం'' అన్నాడు ధుమధుమలాడుతూ.

★